నవతరం
తెలంగాణ రౌండప్
శనివారం, డిసెంబరు 24, 2022 పేజీలు :6

## న్యాయవ్యవస్థలో బిజెపి మితిమీరిన జోక్యం ఆపాలి

6లో



# షబ్బీర్ అలీ భూములు బెదిరించి కబ్జా చేసినవి కాదు

### బాజాప్త డబ్బులు పెట్టి కొన్నారు
### వెంకట రమణారెడ్డి ఆరోపణలు పసలేనివి



కామారెడ్డి, డిసెంబర్ 23(నవతరం): మాజీ మంత్రి షబ్బీర్ అలీ భూములు బెదిరించి కబ్జా చేసినవి కాదని, బాజాప్త డబ్బులు పెట్టి కొన్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం షబ్బీర్ ఆలీకి చెందిన భూములపై బీజేపీ నేత కాటిపల్లి వెంకట రమణారెడ్డి చేసిన ఆరోపణలపై నేడు కాంగ్రెస్ నాయకులు జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. నిన్న బిజెపి నాయకుడు వెంకటరమణారెడ్డి మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ పై చేసిన ఆరోపణలు పసలేనివన్నారు. షబ్బీర్ అలీ, ఆయన కుటుంబ సభ్యులు బాజప్త డబ్బులు ఇచ్చి భూములు కొన్నారని, ఎవరిని బెదిరించి కబ్జా చేసి తీసుకున్న భూములు కావన్నారు. నీ విద్యాసంస్థ వద్ద రిటైర్డ్ ఉద్యోగుల భూమి కబ్జా చేసి ప్రహరీ గోడ కట్టుకుంటే వారు కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకున్నా కోర్టు ఆర్డర్ ను లెక్క చేయకుండా వారిని బెదిరించి 30 వేలకు గజము ఉన్న భూమిని 3 వేలకు గజం తీసుకోలేదా.. దీనిపై ఆధారాలు బయట పెట్టమంటావా.. ఆత్మ విమర్శ చేసుకుంటావా.. అని ప్రశ్నించారు. ఈ రోజు రైతుల భూముల గురించి పోరాటం చేస్తున్న అంటున్నావని, కర్షకులు రూపాయి రూపాయి పోగుచేసుకొని వాళ్ళ రక్తము, చెమట ధారపోసి, విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యాలయాల కోసం 260 ఎకరాలు భూమి తీసుకున్నారన్నారు. ఆ భూములను మీ తండ్రి, నీవు ఎడ్యుకేషన్ సొసైటీ తయారు చేసుకుని ఆ స్థలాన్ని అరోరా ఇంజనీరింగ్ కాలేజీ వారికి దారాదత్తం చేసి వారి పేరు మీద యూకో బ్యాంకులో విద్యాలయ భూములు 26 ఎకరాలు కుదవ పెట్టి ఏడు కోట్లు తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మిగతా సొసైటీ సభ్యులు మా సంతకాలు ఫోర్జరీ చేసి విద్యాలయ భూములు బ్యాంకులో పెట్టి అప్పు చేశారని కోర్టుకు పోలేదా అని నిలదీశారు. కామారెడ్డి కాలేజీ సొసైటీలో ఎలా నువ్వు సభ్యునిగా చేరి, నీ మిత్రుడైన అరోరా కాలేజీ వాళ్ళని ఎలా దాంట్లో సభ్యత్వం ఇప్పించావని ప్రశ్నించారు. నీ విద్యాసంస్థను ముగ్గురికి అమ్మి వారిని బెదిరించి తిరిగి తీసుకోలేవా అని నిలదీశారు. నీకు తెరాసా ఎంపీ రంజిత్ రెడ్డి సంబంధం ఏంటి అని నిలదీశారు. ఎమ్మెల్సీకి రాజీనామా చేస్తే ఏడు కోట్లు ఇచ్చాడని, ఆ ఏడు కోట్ల ద్వారా బెంగళూరులో 17 కోట్ల సంపాదించానని, 17 కోట్లతో ప్రోబేల్స్ స్కూల్ కొన్నానని నీ నోటి ద్వారానే నువ్వే అన్నావు కదా.. దానికి నీ సమాధానమేంటి..? అని ప్రశ్నించారు. కామారెడ్డి పట్టణం సమీపంలో అబ్దుల్లా నగర్ వెంచర్ గురించి ప్రెస్ మీట్ పెట్టి నానా హంగామా చేసి వారి వద్ద నుంచి 40 లక్షలు తీసుకున్న మాట వాస్తవం అవునా కాదో చెప్పాలని డిమాండ్ చేశారు. అదే ప్యాకేజీలో బిటి రోడ్డు మీ ఇంటి పక్కనుండి వేయించుకోవడం నిజం కాదా అన్నారు. మీ ఇంటి సీసీ కెమెరాలలో మూడు నెలల రికార్డు తీసి చూసుకో.. లేకపోతే నీకు ముడుపులు అందించిన ఇద్దరు వ్యక్తులతో సహా సాక్షాలతో సహా బయట పెట్టమంటావా చెప్పాలన్నారు. కామారెడ్డి పట్టణంలో టీవీ కేబుల్ నెట్వర్క్ పెడతానని చెప్పి మీ సంబంధీకులను, మీ పార్టీ నాయకులను నట్టేట ముంచింది వాస్తవం కాదా.. దాన్ని కూడా సాక్షాలు బయటపెట్టాలా.. అశోక్ నగర్ కాలనీకి చెందిన ఒక అమాయకుని ఇంటి కాగితాలు బ్యాంకులో షూరిటీగా పెట్టి 20 లక్షలు అప్పు చేస్తే బ్యాంకు వాళ్లు వచ్చి ఆ ఇంటినే యాక్షన్ చేస్తామంటే నువ్వు పారిపోయింది వాస్తవం కాదా.. మెడికల్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్ పెట్టి మిత్రులతో కలిసి కలిసి వ్యాపారం చేసి వారినీ నట్టేట ముంచింది వాస్తవం కాదా అని నిలదీశారు. అంతంపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 146 లో గల 1.12 ఎకరం భూమిని వెంకటరమణారెడ్డి అతని బంధువులు కలిసి రైస్ పూలింగ్ పేరుతో అధిక లాభార్జన ఆశ చూపి తన స్వలాభం కోసం అమాయకుడైన నరసింహారెడ్డిని మోసం చేసి భూమిని కబ్జా చేశారని బాధితులు పేర్కొన్నారని, ఈ విషయంపై కామారెడ్డి సీఎస్ఐ గ్రౌండ్లో మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నామని నీకు దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు పండ్ల రాజు, పట్టణ యువజన అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు సందీప్, మున్సిపల్ కౌన్సిలర్ శివ కృష్ణమూర్తి, పాక రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుల సవాలుకు నేను సిద్ధం
### బీజేపీ నేత కాటిపల్లి వెంకట రమణారెడ్డి

కాంగ్రెస్ నాయకులు చేసిన సవాలుకు తాను సిద్ధమని బీజేపీ నేత కాటిపల్లి వెంకట రమణారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్ అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ రోజు కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలకు తాను సమాధానం ఇస్తానన్నారు. వాళ్ళు చేసిన ఆరోపణలు ఏ ఒక్కటి నిరూపించిన వారు వేసే శిక్షకు తాను సిద్ధమని ప్రకటించారు. తేదీ, సమయం చెప్తే వాళ్ళు చెప్పిన ప్రకారం సీఎస్ఐ గ్రౌండులో సిద్ధంగా ఉంటానన్నారు.



4లో

## సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు

::: ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

## భారత్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు పీవీ కృషే

::: పీవీ తనయుడు ప్రభాకర్‌రావు



3లో




5లో

## తెలంగాణలో అన్ని పండుగలకు గుర్తింపు

### రాష్ట్రంలో బీజేపీ నాటకాలు సాగవు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి

# గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాల సంఖ్య తగ్గింది

## ఎస్పీ రేమా రాజేశ్వరి



నల్గొండ, డిసెంబర్ 23(నవతరం): నల్గొండ జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే నేరాల సంఖ్య 2022లో తగ్గిందని జిల్లా ఎస్పీ రేమా రాజేశ్వరి తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది క్రైమ్ రికార్డుల వివరాలను వెల్లడించారు. 2020లో 6754 నేరాలు నమోదు కాగా, 2021 లో 9535 నేరాలు, 2022లో 7343 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. ఈ ఏడాది దేవరకొండలో గిరిజన ప్రాంతాలలో అక్రమ దత్తత ద్వారా నవజాత శిశువులను విక్రయించే ఐదు మంది సభ్యులను అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగింది. అలాగే జిల్లా పరిధిలో కారులు, లారీల చోరీకి పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠాలను అరెస్ట్ చేసి రిమాండ్ చేశామన్నారు. చైన్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్ చేశామని తెలిపారు. బస్సులలో దొంగతనాలు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠాను, అలాగే మోటార్ సైకిల్ చోరీల ముఠాను అరెస్టు చేసి రిమాండ్ చేశామన్నారు. ఆయా నేరాల్లో 2022 లో 44. 19శాతం సొత్తును రికవరీ చేశామన్నారు. 23 గంజాయి కేసుల్లో 2795. 856 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సైబర్ క్రైమ్ , షీటీమ్స్ పై ప్రజల్లో అవగాహన పెంచడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ భరోసా సెంటర్ ను దేశంలోనే మొదటిసారిగా మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాల కార్మిక నిర్మూలన, యాంటీ ర్యాగింగ్ ఆపరేషన్ చేపట్టి వాటి నివారణకు చర్యలు తీసుకున్నామన్నారు. పోలీస్ సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలు అమలు చేశామన్నారు.

# పార్టీ పటిష్టతకు శక్తివంచనతో కృషి చేయాలి: పన్నాల హరీష్‌రెడ్డి

కూకట్ పల్లి, డిసెంబర్ 23(నవతరం ): భారతీయ జనతా పార్టీని కూకట్ పల్లి నియోజకవర్గంలో పటిష్ట పరిచేందుకు కార్యకర్తలు, నాయకులు శక్తి వంచనతో తమ వంతు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ డివిజన్ లో బిజెపి అధ్యక్షుడు గంధం రాజు ఆధ్వర్యంలో శుక్రవారం బూతు స్థాయి అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పన్నాల హరీష్ రెడ్డితో పాటుగా బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పటిష్టపరిచే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి నేతలు కృషి చేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర రావు, డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి రేవతి,మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు



కూకట్పల్లి, డిసెంబర్ 23(నవతరం ): కుల మతాలకతీతంగా అన్ని వర్గాల పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ పేద ప్రజలకు కానుకలు అందిస్తుందని కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు అన్నారు. కెపిహెచ్బి డివిజన్ 4వ ఫేస్ లో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని శుక్రవారం క్రిస్టియన్ సోదరులకు ప్రభుత్వం అందిస్తున్న క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాలను గుర్తించిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అన్ని కుల మతాల వారిని సమానంగా చూస్తూ వారి పండగలకు కానుకలు పంపిణీ చేయడం దేశంలో మరెక్కడా లేదన్నారు. అలాగే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సారధ్యంలో కేపిహెచ్బి డివిజన్ మరింత ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీ రాజేష్ రాయ్, సీనియర్ నాయకులు పవన్ కుమార్, ప్రసాద్, భవాని పెద్దిరాజు,పాస్టర్ సాల్మన్, జాన్ మోసెస్, పాస్టర్ విజయ్ కుమార్, పాస్టర్ విజయపాల్, ఫాస్టర్ దేవానందం, పాస్టర్ తబితమ్మ, పాస్టర్ ఆహరన్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు: సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి డిసెంబర్ 23(నవతరం): కూకట్ పల్లి నియోజక వర్గం ఫతేనగర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయంలో బొడ్రాయి ప్రతిష్టించిన మొదటి వార్షికోత్సవం సందర్భంగా టీపీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహముతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, ముల్లోకాలను ఏలే ఆ జగన్మాత కరుణ కటాక్షాలు ఎల్లపుడు అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫతే నగర్ స్టీల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస మూర్తి, త్రిలోక్ అగర్వాల్, అనిల్ గోయల్, ఇందర్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, తూము వేణు, దేవాలయ కమిటీ ప్రతినిధులు కంచి మహేందర్, సూరజ్ తివారి, కుక్కల రాజు, రాజు ముదిరాజ్, కృష్ణ చైతన్య, రమేష్ బాబు, వరాహ స్వామి పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీని కలిసిన జర్నలిస్టు యూనియన్ నూతన కమిటీ

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23(నవతరం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టీయూడబ్ల్యూజే హెచ్143, టీఈఎంజేయూ నూతన కమిటీ సభ్యులు శుక్రవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, అధ్యక్ష, కార్యదర్శులు సుధీర్, కృష్ణారెడ్డి, కోశాధికారి సురేందర్, టీఈఎంజేయూ(తెంజు) అధ్యక్ష, కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కష్టపడి పని చేయాలి: రవి కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 23(నవతరం ): నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని శేర్లింగంపల్లి నియోజకవర్గ%శీ% బిజెపి సీనియర్ నాయకుడు రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం వివేకానంద నగర్ బిజెపి నాయకుడు ఏ. గోపాలరావు రవి కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు కష్టపడి పని చేయాలని ఇప్పటినుండే పార్టీ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారని అన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ ని గోపాల్ రావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, జ్ఞానేశ్వర్ గౌడ్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతినగర్ పార్క్ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పర్యటన

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23(నవతరం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ 22వ డివిజన్ ఎన్ఆర్ఐ కాలనీ పార్క్ ను శుక్రవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ స్థానిక మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి , కమిషనర్ వంశీకృష్ణ , డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్ , స్థానిక కార్పొరేటర్ పైడి మాధవి తో కలిసి పరిశీలించారు. ఈ మేరకు పార్క్ లో పిల్లల ఆట సామగ్రి, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేయాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా. అక్కడే ఉన్న అధికారులకు వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు తగ్గిన, సైబర్ నేరాలు మాత్రం పెరిగాయి: సీపీ స్టీఫెన్ రవీంద్ర



హైదరాబాద్, డిసెంబర్ 23(నవతరం): హైదరాబాద్ నగరంలో గత ఏడాదితో పోలిస్తే సాధారణ నేరాలు సైబరాబద్ పరిధిలో 12% మేర తగ్గాయని, అదే సమయంలో సైబర్ నేరాలు మాత్రం 28. 84% పెరిగినట్లు సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. కానిస్టేబుల్ నుండి సిపి వరకు అందరూ కృషి చేయడం వల్లే మొత్తం నేరాల సంఖ్య తగ్గినట్లు తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాల పైన ప్రత్యేక దృష్టి సారించి వాటిని తగ్గించే విధంగా పని చేయాలని కోరారు. సాధారణ నేరాల కంటే సైబర్ నేరాలను ఛేదించడం చాలా కష్టమైన పని అని అన్నారు. ఈ క్రమంలో కింది స్తాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు కలిసికట్టుగా పనిచేసి సైబర్ నేరాలను తగ్గించాలని కోరారు. గడిచిన 10 సంవత్సరాలలో 80% కేసులు సైబరాబాద్ పరిధిలో దర్యాప్తు పూర్తి చేసినట్లు తెలిపారు.



## నాలా కుంగిన ఘటనపై ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, డిసెంబర్ 23(నవతరం): హైదరాబాద్ గోషామహల్ లోని చాక్నవాడిలో శుక్రవారం నాలా ఒక్కసారిగా కూలిన విషయం తెలిసిందే. రంగంలోకి దిగిన డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టారు. అటు నాలా కూలిన ప్రాంతాన్ని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలా కుంగిపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల నిమిత్తం ఎన్ని విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని విమర్శించారు. పాత నాలా కాబట్టే ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. కుంగిపోయిన నాలాను తొలగించి కొత్తగా నిర్మాణం చేపట్టాలని రాజాసింగ్ కోరారు.

## నాలాలపై అక్రమ నిర్మాణాల వల్లే ప్రమాదం



హైదరాబాద్, డిసెంబర్ 23(నవతరం): నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్ల ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం గోషామహల్ చాక్నవాడిలో కుంగిపోయిన పెద్ద నాలాను ఆయన పరిశీలించారు. ఆక్రమణకు గురైన స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు తక్కువగా ఉండటం వల్ల పెను ప్రమాదం తప్పిందన్నారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించి రూల్స్ పాటించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# భారత్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు పీవీ కృషే

## పీవీ తనయుడు ప్రభాకర్‌రావు



హైదరాబాద్ 23(నవతరం ప్రతినిధి ) :మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు దేశ ప్రతిష్టను ప్రపంచ స్థాయికి పెంచిన గొప్ప నాయకుడని ఆయన తనయుడు, టీఏజేఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం దివంగత ప్రధాని పీవీ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్, హైదరాబాద్లో గల పీవీ జ్ఞానభూమి వద్ద పెద్ద ఎత్తున కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు, పీవీ కుటుంబీకులు పీవీ ఘాట్ వద్ద పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభాకర్ రావు అక్కడే మీడియాతో మాట్లాడారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు దేశం చాలా రంగాల్లో ముందుకెళ్లిందని గుర్తు చేశారు. మారుమూల గ్రామం నుంచి ఢిల్లీ పీఠానికి ఎదిగే అవకాశం పీవీ పొందారని కొనియాడారు. ఎవ్వరినీ నొప్పించక... అందరినీ మెప్పించి తన పని, తాను చేసుకొని పీవీ ముందుకు వెళ్ళారని చెప్పారు. అంతేస్థాయిలో దేశ ఆర్థిక రంగాన్ని కూడా పరుగులు పెట్టించారని స్పష్టం చేశారు. ఆయన సంస్కరణల ఫలితంగా నేడు దేశంలో ఐటీ పరిశ్రమ పెద్ద ఎత్తున ఎదిగిందన్నారు. దేశవ్యాప్తంగా పీవీ నిజాయితీగా పనిచేసిన నాయకుడుగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. భారత్ కు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చిన మహానీయుడు తెలుగు, తెలంగాణగాణ వాడు కావడం మనందరికీ గర్వకారణమని వివరించారు. ప్రధానిగా ఎలా ఉండాలి? ముఖ్యమంత్రిగా ఎలా ఉండాలి? అని నిరూపించిన మహానుభావుడు పీవీ నరసింహారావు అన్నారు.

### ఘనంగా పీవీ వర్ధంతి వేడుకలు

భారతదేశం మాజీ ప్రధానమంత్రి , కీర్తిశేషులు పీవీ నరసింహారావు 18వ వర్ధంతి వేడుకలను హైదరాబాదులోని పీవీ ఘాట్ లో ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా పీవీ నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ సురభి వాణిదేవి పివి, నరసింహారావు కుమారుడు, టీఏజేఎఫ్ చాంబర్స్ కమిటీ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు అందరూ నియోజవర్గం అధ్యక్షుడు షేక్ మహబూబ్ శేఖర్ మారం రాజు, జీవన్, ఉప్పాలియా తదితరులు పాల్గొని నెక్లెస్ రోడ్డులోని పివి ఘాటులో ఆయన సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురభి వాణిదేవి మాట్లాడుతూ భారతదేశానికి పీవీ నరసింహారావు ఎనలేని కృషి చేశారని వ్యాఖ్యానించారు. దేశంలో అనేక సంస్కరణలు చేశారని, నిరుపేద కుటుంబాలకు పెద్ద ఎత్తున సహాయ, సహకారాలు అందించడమే కాకుండా అనేక సంక్షేమ పథకాలను చేపట్టారని అన్నారు. అంతకుముందు రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై సౌందర్ రాజన్, సీనియర్ కాంగ్రెస్ దిగ్విజయ్ సింగ్, కేవీపీ రాంచందర్ రావు, మాజీ గవర్నర్ విద్యా సాగర్ రావు, మాజీ ఎంపీ బూర నర్సయ గౌడ్, బీజేపీ నేత ఎన్వీ సుభాష్, బీజేపీ అధికార ప్రతినిధి ఎనుగుల రాకేష్ రెడ్డి, టీడీపీ అధికార ప్రతినిధి నేత తిరునగరి జ్యోత్స్న తదితరులు పీవీ ఘాటుకు వచ్చి పీవీ సమాధి వద్ద పూల పుష్పాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ, వ్యాపారవేత్తలతో పాటు సామాజిక వేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పీవీ ఘాటు వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.

# కర్మేలు కృప ప్రార్ధన మందిరం సంఘం తరపున పేద మహిళలకు చీరలు పంపిణీ

## చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ బి భద్రం

ములకలపల్లి, డిసెంబర్ 23 (నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోములకలపల్లమండలో తాళ్ల పాయ పంచాయతి, రింగిరెడ్డిపల్లి వీరభద్రంగ్రామంలో కర్మేలు కృపా ప్రార్థన మందిరం సంఘ వ్యవస్థాపకులు బైట ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో స్థానిక సర్పంచ్ బైట రాజేష్ చేతులమీదుగా గ్రామంలో ఉన్న పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. కర్మేలు కృప ప్రార్థన మందిరం సంఘ వ్యవస్థాపకులు బైట ప్రసాద్ మాట్లాడుతూ క్రిస్మస్ పండగ జరుపుకోవడం అంటే ఏసుక్రీస్తు పుట్టుక జనని గుర్తు చేసుకోవడం అని ఏసుక్రీస్తు పుట్టిన సందర్భంగా ఈ పండుగ జరుపుకోవడం,పండుగ తరుపున పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది అని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో



ములకలపల్లి మండల పాస్టర్స్, గ్రామ పెద్దలు కీసరి బాబు,బైట సిరిమప్ప,బైట ఎర్రప్ప,సంఘ పెద్దలు కీసరి ఆకుల,కొండ్రు రాహేలు. కీసరి గోపాలరావు మరియు సంఘ విశ్వాసులు పాల్గొనడం జరిగింది.

# సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు

## ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



కామారెడ్డి, డిసెంబర్ 23(నవతరం): సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించిన కల్లాల నిర్మాణాలకు ఖర్చు చేసిన 151 కోట్ల రూపాయలు వెనక్కి ఇచ్చేయాలన్న కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కామారెడ్డిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, జిల్లా బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. ఈ దేశంలో ప్రస్తుతం రాజకీయ వ్యవస్థ ఏ విధంగా ఉందొ చూస్తూనే ఉన్నామన్నారు. ఎనిమిదిన్నర సంవత్సరాల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సమృద్ధి పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. కేంద్ర మంత్రులు, అధికారులు, పక్క రాష్ట్రాల నాయకులు తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రశంసిస్తూ కితాబిచ్చారన్నారు. పార్లమెంట్ సాక్షిగా అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతోందని చెప్పిన ప్రధానికి ఇప్పుడేమైందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల సంతోషాన్ని చూడలేక పోతున్నారా.. ఈ కుళ్లు బుద్ది మీకెందుకు అని నిలదీశారు. ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ఇప్పటవరకు ఒక్కసారి కూడా మీడియా సమావేశం నిర్వహించని ఏకైక ప్రధాని మోడీ అన్నారు. కేసీఆర్ రైతు బాంధవుడని, ఇప్పుడిప్పుడే రైతులు అప్పుల ఊబిలో నుంచి బయటపడుతున్నారని చెప్పారు. అది చూసిన బీజేపీ ఓర్వలేవుఅపోతుందని, పని చేసే ప్రభుత్వానికి కాళ్ళలో కట్టెలు పెడుతోందన్నారు. 75 సంవత్సరాల చరిత్రలో ఏనాడైనా రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని ఏ నాయకునికైనా ఆనిపించిందా.. గుజరాత్ లో 15 సంవత్సరాలు సీఎంగా, ఎనిమిది సంవత్సరాలుగా ప్రధానిగా ఉన్న మోడీ గుజరాత్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేసారా అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం మాత్రమే వారికి తెలుసని మండిపడ్డారు. ఉపాధి హామీ ద్వారా కల్లాల నిర్మాణం చేసి ఉపాధి కల్పిస్తే ఆ నిర్మాణాలకు ఖర్చు చేసిన 151 కోట్ల రూపాయలు కేంద్రానికి కట్టాలంటున్నారని తెలిపారు. ఆ అడబ్బులేమైనా నీ తాత జాగీరా మోడీ అని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేణా కేంద్రానికి 2.79 లక్షల కోట్లు చెల్లిస్తే కేంద్రం తెలంగాణకు ఇచ్చింది మాత్రం 1.60 లక్షల కోట్లు మాత్రమేనన్నారు. మా డబ్బులు ఎటు పోయాయి.. మమ్మల్ని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించారు. కేంద్రంలో ఎంతోమంది ప్రదానిలను చూశామని, తమకు అనుకూలంగా లేని ప్రభుత్వాలను కూల్చేసిన ప్రధానిని ఇప్పుడే చూస్తున్నామన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వాటిపై ప్రధాని ఎందుకు మాట్లాడరని నిలదీశారు. ఈడీ, సిబిఐ, ఐటీలను ఉసిగొల్పడమే మీకు తెలుసన్నారు. కేంద్రంలోని బీజేపీ సీఎం కేసీఆర్ ను ఎన్ని ఇబ్బందులు పెట్టినా గుండె ధైర్యంతో కేసీఆర్ ముందుకు వెళ్తున్నారన్నారు. కుక్క కాటుకు చెప్పు దెబ్బ మాదిరిగా ఇంకా బాగా పనిచేసి తెలంగాణలో మళ్ళీ అధికారంలోకి వస్తామన్నారు. కేంద్రం కట్టాలన్న 151 కోట్లు రద్దు చేసేవరకు ఈ పోరాటం ఆపేది లేదని, రైతాంగం అంత ఏకం అవుదామని, కేంద్రంపై తిరగబడదామని పిలుపునిచ్చారు.

# బిజెపి ప్రభుత్వం రైతులపై నియంతృత్వ పోకడలు మానుకోవాలి

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బిజెపికి వ్యతిరేకంగా ర్యాలీ, మహాధర్నాలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు,ప్రభుత్వ విప్ రేగా, ఎమ్మెల్యే వనమా**



కొత్తగూడెం, డిసెంబర్ 23(నవతరం): కొత్తగూడెం లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రైతు వ్యతిరేక నియంత్రత పోకడలు అవలంబిస్తున్న బిజెపి పార్టీకి వ్యతిరేకంగా ర్యాలీ, మహా ధర్నా కార్యక్రమం లో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మరియు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పాల్గొని, అనంతరం జరిగిన సభలో ప్రసంగించరు. ఈ యొక్క కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, అశ్వరావుపేట ఎమ్మెల్యే మేచ్చా నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్లు కాపు సీతాలక్ష్మి, డి వి . వెంకటేశ్వర్లు, ఎంపిపి లు బాదవత్ శాంతి, బుక్య సోనా, మడివి సరస్వతి, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఉర్దూ గర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, వైస్ చైర్మన్లు దామోదర్ యాదవ్, కూచి పూడి జగన్, కౌన్సిలర్లు, దిశా కమిటీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, రైతులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు ఆర్థిక చేయూత కల్యాణ లక్ష్మి: ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య

పెద్దవంగర, డిసెంబర్ 23(నవతరం): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వినూత్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో అన్నివర్గాల ప్రజలకు భవిష్యత్తుపై భరోసా ఏర్పడిందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 13 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. దేశంలోనే ఎక్కడా లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవు తున్నాయని గుర్తు చేశారు. ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేతిరెడ్డి సోమ నరసింహారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్,



సర్పంచులు చింతల భాస్కర్, గాజుల శోభ, ధరావత్ భీమా, కనుకుంట్ల వెంకన్న, జనగాం సత్యానారాయణ, హరీష్, ఉపేందర్ పాల్గొన్నారు.



## బాలాజీ వైన్స్‌లో ఎమ్మార్పీ కంటే ఎక్కువ వసూళ్లు

ములకలపల్లి, డిసెంబర్ 23(నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం జగన్నాధపురం పంచాయతీ పరిధిలో చంద్ర కుంట గ్రామంలో బాలాజీ వైన్స్ బెల్ట్ షాప్ అదనపుగా ఎంఆర్పి రేట్ కంటే 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఎమ్మార్పీ రేట్ కంటే ఆదనపుగా 20 రూపాయలు ఎక్కువగా వసూలు చేస్తే బెల్ట్ షాపును మూసివేస్తామని బెల్ట్ షాప్ ముందుగ్రామస్తులు పెద్ద ఎత్తున హెచ్చరించారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ములకలపల్లి, డిసెంబరు 23(నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజవర్గంములకలపల్లి మండలంలోజీవన్ జ్యోతి పాఠశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శాంటా క్లాస్, దేవదూతల వేషధారణలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ జయంత్, సిస్టర్స్ నిర్మల ,సుగంధి ,రాజ్యం, దీప్తి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

### ఆనంద్ కృష్ణారెడ్డి

సంగారెడ్డి, డిసెంబర్ 23(నవతరం): సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో బెంగాలీ చెందిన ముకుంద రావు గత 30 సంవత్సరాలుగా 14వ వార్డ్ వినాయక నగర్ కాలనీలో జీవిస్తున్నారు ముకుందం రావు తన తల్లి సరస్వతి చనిపోవడంతో కుటుంబ సభ్యులకు అంతక్రియలకు పదివేల రూపాయలు ప్రముఖ సంఘ సేవకుడు, సామాజిక వెత్త, మానవతా వాది బిజెపిళనాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ పేద కుటుంబానికి ఎక్కడ ఇబ్బందుంటే అక్కడ ఆనంద్ రెడ్డి ఉంటాడని చెప్పడం జరిగింది.

## భద్రాద్రి జిల్లాలో రైతు దినోత్సవం రోజున విషాదం



భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 23(నవతరం) : విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన చంద్రుగొండ మండలంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మద్దుకూరుకు చెందిన రైతు తన్నీరు కిరణ్ పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే అతను మృతి చెందాడని స్థానికులు మండిపడుతున్నారు. రైతు దినోత్సవం రోజునే అన్నదాత మృతి చెందడం పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## గోషామహల్‌లో కుంగిపోయిన రోడ్డు.. కార్లు, ఆటోలు ధ్వంసం..

హైదరాబాద్, డిసెంబర్ 23(నవతరం): హైదరాబాద్, గోషామహల్ పోలీసు స్టేషన్ పరిధిలోని చాక్నవాడిలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ఉన్నట్టుండి రోడ్డు ఒక్కసారిగా కుంగిపోయింది. దీంతో కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి. అదే రోడ్డుపై ఇవాళ వారాంతపు సంత నిర్వహించేందుకు కూరగాయల వ్యాపారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రోడ్డు కుంగిపోవడంతో పలువురు జనాలు కూడా తీవ్రంగా గాయపడ్డారు. కూరగాయల బండ్లు గుంతలో పడిపోయాయి. ఆ మార్గం గుండా రాకపోకలను పోలీసులు బంద్ చేశారు. సహాయక చర్యలు చేపట్టారు.



## కార్యకర్తలను కాపాడుకుంటా: మంత్రి ఎర్రబెల్లి

పెద్దవంగర, డిసెంబర్ 23(నవతరం): పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మండలంలోని ఉప్పరగూడెంలో ఇటీవల మేకల వెంకటయ్య, నానబాల కుమారస్వామి అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం బాధిత కుటుంబాలను మంత్రి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, వారిని అన్నివేళలా కంటికి రెప్పల కాపాడుకుంటానని భరోసా కల్పించారు. మంత్రి వెంట మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, బొమ్మెరబోయిన రాజు, హరీష్, ఎండీ షర్ఫుద్దీన్, సమ్మయ్య, సోమల్లు, వెంకన్న ఉన్నారు.

# తెలంగాణలో అన్ని పండుగలకు గుర్తింపు

### రాష్ట్రంలో బీజేపీ నాటకాలు సాగవు
### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి



పెద్దవంగర, డిసెంబర్ 23(నవతరం): రాష్ట్రంలోని అన్ని పండుగలకు కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపునిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక జీసస్ షైనీ చర్చిలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మంత్రి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి తో కలిసి కేక్ కట్ చేసి, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం పాస్టర్ల సంఘం మండల అధ్యక్షుడు కండే దేవిడ్ రాజ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. యేసు క్రీస్తు బోధనలు ప్రపంచానికే అనుసరణీయమన్నారు. ప్రేమ, జాలి, దయ, కరుణ ప్రతి ఒక్కరిపై చూపించాలన్నది యేసుక్రీస్తు బోధనల సారాంశమన్నారు. అసూయ, ఈర్ష్య, ద్వేషాలకు దూరంగా ఉండాలని ఏసుక్రీస్తు బోధించారని ఆయన గుర్తుచేశారు. యేసు క్రీస్తు బోధనలు విశ్వశాంతికి దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. క్రీస్తు చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడిచి విశ్వ శాంతికి పాటుపడాలని ఆయన ఉద్బోధించారు. దేశంలోనే సర్వ మతాలకు సమాన గౌరవం ఇస్తూ అన్ని మతాల వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సోదరుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నదన్నారు. మైనారిటీల సంక్షేమానికి, విద్య, ఉపాధి కోసం కావాల్సినంత డబ్బులు ఖర్చు చేస్తుందన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే నిజమైన భగవంతుని సేవ అని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 3 లక్షలు, రాష్ట్రంలో 30 కోట్లు ఖర్చు చేసి క్రిస్మస్ పండగను సీఎం కేసీఆర్ గొప్పగా చేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేశంలో అన్ని మతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. గత ఎనిమిదేళ్ల క్రితం రాష్ట్రంలో పండుగలకు సరైన గుర్తింపు ఉండేది కాదని, రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే అన్ని మతాలను సమానంగా గౌరవిస్తున్నామని తెలిపారు. పాస్టర్లు సేవ దృక్పథాన్ని దృక్పథంతో పని చేస్తారని, వారిలో దళితుల ఉంటే దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చారు.

### బీజేపీకి ప్రజలే బుద్ధి చెప్పాలి

దేశవ్యాప్తంగా బీజేపీ రాష్ట్రాల మధ్య మత విద్వేషాలు సృష్టిస్తూ, ఘర్షణలకు ప్రేరేపిస్తుందని విమర్శించారు. ప్రజలంతా బీజేపీ కుట్రలను గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ రాబోయే రోజుల్లో దేశ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తుందన్నారు. దేశ ప్రజలకు నరేంద్ర మోడీ చేసిందేమీ లేదని, ధరల భారంతో ప్రజల బిక్కుబిక్కుమంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు, సర్పంచ్ లక్ష్మీ శర్మ, డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య, ఆర్డీవో రమేష్ బాబు, తహశీల్దార్ రమేష్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, యాదగిరి రావు, సోమ నరసింహారెడ్డి, లింగమూర్తి, రవీందర్, పాస్టర్లు జాషువా, సుధాకర్, డానింగ్ టన్, వెంకటరత్నం, విజయ్ కుమార్, శ్రీనివాస్ రావు, వినయ్ కుమార్, విజేందర్, కుమార్ పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ బాధిత రైతుల అరెస్ట్

### దాడికి యత్నించిన బీఆర్ఎస్ నాయకులు
### రైతు కల్లాలపై కేంద్రం తీరుకు బీఆర్ఎస్ ధర్నాలో ఊహించని పరిణామం





కామారెడ్డి, డిసెంబర్ 23(నవతరం): రైతు కల్లాలను ఉపాధి హామీ నిధులతో నిర్మించారని, వాటికి సంబంధించిన 151 కోట్లను కేంద్రానికి చెల్లించాలన్న కేంద్ర ప్రభుత్వ విధానానికి నిరసనగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీకి మొట్టమొదటిసారిగా రైతుల నుంచి ఊహించని పరిణామం ఎదురైంది. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ మున్సిపాలిటీలో భూములు కోల్పోతున్న రైతులు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేపడుతున్నారు. నేటి ధర్నాలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పాల్గొంటున్నారని తెలుసుకుని నిరసన తెలపడానికి భూ బాధితులు నిర్ణయించారు. ధర్నా ప్రారంభం కాగానే ప్లకార్డులు పట్టుకుని ధర్నా వద్దకు చేరుకున్నారు. దాంతో పోలీసులు అప్రమత్తమై నిరసన తెలుపుతున్న రైతులను పక్కకు తీసుకెళ్లారు. రైతులను కొద్ది దూరం వరకు తీసుకెళ్లినా మళ్ళీ రావడంతో బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన చేస్తున్న రైతులపై దాడికి యత్నించారు. గమనించిన పోలీసులు రైతులను అక్కడినుంచి తీసుకెళ్ళి అరెస్ట్ చేసి పోలిసి స్టేషన్ కు తరలించారు. మాస్టర్ ప్లాన్ ను రద్దు చేయాలని, భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యేను కలిసి విన్నవించడానికి వస్తే పోలీసులు అరెస్ట్ చేయడం దారుణమన్నారు. మాస్టర్ ప్లాన్ పై ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ వైఖరి తెలియజేయాలని డిమాండ్ చేశారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేసేవరకు ఆందోళనలు ఆపే ప్రసక్తి లేదన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలపై కేసీఆర్ విఫలం..

## ప్రజా రవాణా కు ఆటంకం కలిగించినా బీఆర్ఎస్ నేతలపై చర్యలు తీసుకోవాలి

## బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్.. బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి సతీష్ పటేల్



మెదక్, డిసెంబర్ 23(నవతరం ప్రతినిధి): రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతుల లక్ష రూపాయల రుణమాఫీ కలగానే మిగిలిపోయిందన్నారు. పంట రుణాలు అందక పెట్టుబడి దొరకక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతులను ఆదుకోలేని సీఎం కేసీఆర్ దేశంలో ఏం ఉద్ధరిస్తాడని ఎద్దేవా చేశారు. రైతుల కోసం ప్రధాని మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గత ఎనిమిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, మహిళలు, యువత, అణగారిన వర్గాల సాధికారతపై దృష్టి సారించింది. అధిక ఇన్‌పుట్ ఖర్చులు, మార్కెట్ లింక్‌ల కొరత, తక్కువ అమ్మకాల ధరలు మొదలైన అట్టడుగు సవాళ్లను అధిగమించే పర్యావరణ వ్యవస్థను అందించడానికి అవిశ్రాంతంగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో బీఆర్ఎస్ ధర్నాకు పోలీస్ యాక్ట్ అమలు ఉండగా.. ఎన్ని గంటల అనుమతి ఇచ్చారో పోలీసులు తెలపాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజా రవాణాకు, వాహనదారులకు, ప్రజలకు ఆటంకం కలిగించిన బిఆర్ఎస్ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాకు మద్దతుగా పోలీసు సిబ్బంది వాహనాల మళ్లింపు చేపట్టడం దారుణమన్నారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధక్షుడు నాయిని ప్రసాద్ బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి సతీష్ పటేల్, పట్టణ ఉప అధక్షుడు రాహుల్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థలో బిజెపి మితిమీరిన జోక్యం ఆపాలి

## వక్ఫ్ భూములను దోచుకుంటున్న ప్రభుత్వం.

## పెద్దపల్లి ఎమ్మెల్యే దోపిడీ ఆపాలి

## బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు: ప్రవీణ్ కుమార్





పెద్దపల్లి, డిసెంబర్ 23(నవతరం): దేశ న్యాయవ్యవస్థలో కేంద్ర ప్రభుత్వ జోక్యం మితిమీరిపోయతుందని,న్యాయవ్యవస్థ స్వతంత్రతను ప్రమాదంలో పడేసి,రాజకీయాలు చేస్తుందని డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.న్యాయవ్యవస్థ దేశంలో స్వతంత్రత గల రాజ్యాంగబద్ద సంస్థ అని,కానీ కేంద్రం ఉద్దేశ్యపూర్వకంగా న్యాయవ్యవస్థను సవాల్ చేస్తూ, రాజ్యాంగ విరుద్దంగా ప్రవర్తిస్తుందని ఆరోపించారు. దేశంలో ఈ.డి, సిబిఐ, మీడియా సంస్థలవలే న్యాయవ్యవస్థను కూడా తన చెప్పచేతుల్లో ఉంచుకోవాలని చూస్తుందని ఆరోపించారు.కేంద్రం విపరీత జోక్యాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వక్ఫ భూములను అన్యాక్రాంతం చేస్తుందని మండిపడ్డారు.ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఎకరాల పేదల భూములు కబ్జా చేసిందని,మళ్లీ ఇపుడు ముస్లింలకు చెందిన భూములను దోచుకుంటుందని తెలిపారు.వక్ఫ భూములతో లక్షల కోట్ల ఆదాయం వస్తుందని,దాంతో ముస్లింల జీవితాల్లో పేదరికం లేకుండా చేయొచ్చన్నారు.కానీ కేవలం ధనికులే వక్ఫ భూములు దోచుకుంటున్నారని ఆరోపించారు.వక్ఫ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. పెద్దపల్లి జిల్లాలో వెయ్యి ఎకరాల భూమి అన్యాక్రాంతానికి గరయ్యిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు, రంగారెడ్డి, డిండి ప్రాజెక్టుల నిర్మాణం కోసం పర్యావరణ అనుమతి తీసుకోకుండా ఎలా ప్రారంభించారని మండిపడ్డారు. తొమ్మిది వందల కోట్ల జరిమానా ఎలా కడుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరుల ఆగడాలు పెరిగాయన్నారు. కొండపోచమ్మ గుట్ట,చింతల గుట్ట క్వారీలో అక్రమ తవ్వకాలు జరిపి,రాత్రికి రాత్రే మట్టి తరలిస్తున్నారని ఆరోపించారు.అనుమతి తీసుకోకుండా గ్రామసభలు కూడా రద్దు చేస్తున్నారని,ప్రశ్నిస్తే చంపుతామని బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఎమ్మెల్యే ఆగడాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు.నియోజకవర్గ ప్రజలు బహుజన్ సమాజ్ పార్టీ మీటింగ్ కి వస్తే బెదిరిస్తూ,పథకాలు రావని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. కుర్మపల్లిలో గంగిరెద్దుల ప్రజలకు కనీస వసతులు కల్పించలేదని,కనీసం వాళ్ల కాలనీని కూడా ఎమ్మెల్యే సందర్శించలేదని విమర్శించారు.రాఘవపూర్ గ్రామంలో నాలుగు వందల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. బిఎస్పి కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తే పెద్దపల్లి కేంద్రంగా నీ అంతు చూస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హనుమయ్య, నియోజకవర్గ ఇంచార్జి దాసరి.ఉష, జిల్లా ఇంచార్జి శేఖర్,జిల్లా అధ్యక్షులు దుర్గయ్య,మహిళా నాయకురాలు స్వప్న గౌడ్,సుమతి,గొట్టె రాజు,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9100357326
navataramtelugudaily@gmail.com



# లాంగ్ జంప్‌తో 2 లక్షల మంది ఆగం

## బీజేపీ చీఫ్ బండి సంజయ్

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సంబంధించి నిర్వహించిన.. దేహధారుద్య పరీక్షలను నోటిఫికేషన్‌లో పేర్కొన్న దానికి భిన్నంగా నిర్వహించినట్లు అభ్యర్థుల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై స్పందించిన బీజేపీ చీఫ్ బండి సంజయ్.. దేహదారుఢ్య పరీక్షల్లోని లోపాలు, అవకతవకలను వెంటనే సవరించాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. లాంగ్ జంప్, షార్ట్ పుట్ పరీక్షల్లో నోటిఫికేషన్‌లో చెప్పిన దానికి భిన్నంగా అధికారులు వ్యవహరించడం వల్ల.. దాదాపు 2 లక్షల మంది పురుష, మహిళా అభ్యర్థులు అర్హత సాధించ లేకపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన చెప్పారు. అర్హుల ఎంపికలోనూ అవకతవకలు జరిగినట్లు కూడా ఫిర్యాదులు వస్తున్నాయని బండి సంజయ్ రాసిన లేఖలో వివరించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోలీసు ఉద్యోగాల నియమాక ప్రక్రియ మొదటి నుండి వివాదాలకు తావిచ్చేలా వ్యవహరిస్తుండటం దురదృష్టకరమని బండి సంజయ్ అన్నారు. ప్రిలిమినరీ పరీక్షల్లో కటాఫ్ మార్కుల విషయంలోనూ.. అభ్యర్థులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసినా ప్రభుత్వం పట్టించకోకపోవడం బాధాకరమన్నారు. తాజాగా దేహదారుఢ్య పరీక్షల్లోనూ నోటిఫికేషన్‌కు భిన్నంగా కొత్త నిబంధనలు పెట్టి అభ్యర్థులను డిస్ క్వాలిఫై చేయడం అన్యాయమని బండి ఆరోపించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లోనూ లాంగ్ జంప్ డిస్టన్స్ 3.8 మీటర్లుగానే ఉందని... తెలంగాణలో మాత్రం 4 మీటర్లుగా నిర్ణయించడం వల్ల అభ్యర్థులకు పెద్ద ఎత్తున అన్యాయం జరిగిందని చెప్పారు. లాంగ్ జంప్‌తో పాటు షాట్ పుట్ విషయంలో పాత విధానాన్ని అమలు చేయాలన్నారు. లాంగ్ జంప్‌లో ఆన్ ది లైన్‌ను కూడా పరిగణలోకి తీసుకోవాలని.. అట్లాగే ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో తప్పుగా ఇచ్చిన ప్రశ్నలకు గాను అభ్యర్థులందరికీ మార్కులు కలపాలని బండి సంజయ్ కోరారు. తక్షణమే జరిగిన తప్పిదాలను సరిదిద్ది లక్షలాది మంది అభ్యర్థులకు తగిన న్యాయం చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరారు.